

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 256 | మంగళవారం 02 జూన్ 2026 | పేజీలు 8 | వెల : 05

## దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు



- వాళ్లు విధ్వంసం చేశారు.. బాగు చేసేందుకు మేము కష్టపడుతున్నాం
- ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారు
- పవర్ కోసం కోడికత్తి, గులకరాయి డ్రామాలు కూడా ఆడారు
- పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- ఆ పార్టీ నేతలు అసత్య ప్రచారాలే పనిగా పెట్టుకున్నారని మండిపాటు

**చామవరం**

వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తే బాగు చేసేందుకు తాము రేయింబవళ్లూ కష్టపడాల్సి వస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో సోమవారం నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని బాగు చేసేందుకు రాత్రింబవళ్లు మేం పనిచేస్తున్నాం. గత పాలకులు మాత్రం విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారు. సుపరిపాలనను వెనక్కు లాగేందుకు గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు పన్నుతోంది. అందుకే ప్రస్తుతం ఉన్న ప్రతిపక్షాన్ని గొడ్డలి పార్టీ అంటున్నాం. బాబాయి వివేకానందరెడ్డిని హత్యచేసి గుండెపోటు అన్నారు. పోస్టుమార్టం తర్వాత తెలిసింది గొడ్డలితో నరికి చంపారని. మానాన్న చనిపోయారు ఇప్పుడు చిన్నాన్న కూడా చంపేశారని ఎక్కడికక్కడ డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అన్నారు మోసం చేశారు. కోడికత్తి, గులకరాయి డ్రామాలు కూడా ఆడారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు - మిగతా3లో



## ఈ సారి యోగా

# రెండు వారాలు

- కోటి మందిని భాగస్వాములను చేసేలా చర్యలు
- రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు
- ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటుకు సీఎం ఆమోదం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో 'యోగాంధ్ర--2026' పేరుతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే విశిష్ట నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) - మిగతా3లో



## బీజేపీపై అన్నామలై

# అసంతృప్తి

- త్వరలోనే కొత్త పార్టీ- రెండు రోజుల్లో క్లారిటీ!
- తమిళనాట రాజకీయాల్లో కొత్త ప్రచారం
- బీజేపీని వీడి కొత్త పార్టీని స్థాపించనున్న అన్నామలై?
- దీనిపై ఆయన రియాక్షన్ ఏంటంటే?

## జమ్ముకశ్మీర్‌లో తగ్గిన ఉగ్రవాదం!

- మే నెలలో 'నో కిల్లింగ్స్?'
- గత 30 ఏళ్లలో మొదటిసారి ప్రశాంతత!
- జమ్ముకశ్మీర్‌లో 4,011 నుంచి 12కు పడిపోయిన వార్షిక మరణాలు
- ఉగ్రవాదం తగ్గిందా?







### దేశంలో జల వనరుల నిర్వహణ కోసం

## ఇస్రోతో కేంద్రం అగ్రిమెంట్

- దేశంలో కొత్త జల పరిశోధన కార్యక్రమాలకు నాంది
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర జలశక్తి శాఖ
- అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన ఇరువర్గాలు

## మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రం...

- విశాఖ సహా ఈ 8 నగరాలపైనే అందరి దృష్టి!
- రియల్ ఎస్టేట్ పెట్టుబడులు మెట్రోల నుంచి టైర్-2 నగరాలకు మళ్లుతున్నాయి
- మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ఈ నగరాల పురోగతికి కారణం
- తక్కువ ధరల్లో ఆస్తులు, అధిక రాబడికి ఆస్కారం ఉండటంతో పెరుగుతున్న ఆసక్తి
- విశాఖపట్నం సహా దేశంలోని 8 నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రాలుగా మార్పు



## ఏఐ హబ్‌గా


# విశాఖ ఎదుగుదల



- ఎయిర్‌ట్రంక్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ
- ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం
- వివిధ దేశాల్లో డేటా సెంటర్లు నిర్వహిస్తున్న హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్
- ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోందన్న మంత్రి లోకేశ్

**ముంబై**

ప్రపంచవ్యాప్తంగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ ఎయిర్‌ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ముంబైలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూ ర్‌లలో భారీ డేటా సెంటర్లను ఎయిర్‌ట్రంక్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ 'ఏఐ, - మిగతా3లో



### దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో

## రాజ్యసభ ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల
- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ

### గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు

# కట్టకపోవడమేంటి?



- పరిశ్రమలు పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం
- పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయని వెల్లడి
- రాజకీయ ఒత్తిళ్లున్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశం

**అమరావతి**

పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్షించారు. పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి పన్ను వసూళ్లు ఎందుకు సరిగా ఉండటం లేదని అధికారులను అడిగారు. రాజధాని నుంచి ఉన్నతాధికారులతో కలిసి పవన్ నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అధికారులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. తమ ప్రాంతాల్లో పన్ను వసూళ్ల వివరాలను - మిగతా3లో

# ఈ సారి యోగా.. రెండు వారాలు

-మొదటిపేజీ తరువాయి

వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. యోగాను కేవలం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా.. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది ( రైతులు, మహిళా స్వయం సహాయక బందాలు, మత్స్య కారులు, గిరిజనులు, వివిధ సాంస్కృతిక కళాకారులు, యువజన సంఘాల సభ్యులు, ఆటో లారీ అసోసియేషన్ ల సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు) పౌరులను యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. 10 లక్షల మంది నిత్య సాధకులను తయారుచేస్తామని వెల్లడించారు. గతేడాది 1.5 లక్షల మంది శిక్షకుల ద్వారా కార్యక్రమాలు జరిపామని, ఈ సంఖ్యకు అదనంగా మరో లక్ష మంది శిక్షకులను జత చేస్తునామని (మొత్తం 2.5 లక్షలు) తెలిపారు. ఈసారి కూడా యోగా, ప్రకతి వైద్య ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో రూపొందించిన యోగా వీడియోలను ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. యోగా దినోత్సవ వేడుకల నిర్వహణపై రాష్ట్ర సచివాయంలో మంత్రి సత్యకుమార్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సెక్రటరీ సౌరభ్ గౌర్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఆయుష్ డైరెక్టర్ జి.వీరపాండియన్, యోగా, ప్రకతి వైద్య సలహాదారు డాక్టర్



మంతెన సత్యనారాయణరాజుతో కలిసి సోమవారం విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ యోగాసనాల ప్రాధాన్యతను తెలిపే విధంగా ప్రత్యేకంగా ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటు కోసం పంపిన ప్రతిపాదనకు సీఎం ఆమోదముద్ర వేశారని, ఇందుకు సంబంధించిన ఫైలు ఆర్థిక శాఖ పరిశీలలో ఉందని చెప్పారు. ఈ పరిషత్ ఏర్పాటకనుగుణంగా 3 ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటవుతాయని తెలిపారు. యోగాసనాల కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగేలా ఈ పరిషత్ పర్యవేక్షిస్తుందని చెప్పారు. కిందటి ఏడాది రికార్డు స్థాయిలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమాలకు రెండు గిన్నిస్ బుక్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు , ఒక స్కోచ్ అవార్డులొచ్చాయని చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు జరిగే బోధనలో యోగాను అంతర్భాగంగా చేర్చారని, ఉత్తర్వులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే యోగాసనాల పట్ల అవగాహన ఏర్పరచడం ద్వారా బహుళ ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే యోగాసనాల కార్యక్రమాల నిరంతర పర్యవేక్షణ, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం కోసం మంగళగిరిలోని ఎపిఐఐసిలో ప్రత్యేకంగా ' వార్ రూం ' ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. జూన్ 21న జరిగే యోగా

# స్థానిక ఎన్నికలు.. ఖర్చు భరించేదెలా



**విజయవాడ :** స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన తాజా సూచనలు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. రానున్న ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి చోటా అభ్యర్థులను నిలబెట్టాలని ఆయన స్పష్టంగా ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పోటీ ఉండేలా చూడాలని, అభ్యర్థుల కొరత అనే కారణం వినిపించకూడదని ఆయన సూచించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే బీసీ, ఎస్సీ వంటి వర్గాల నుంచి కొత్త కార్యకర్తలను ప్రోత్సహించి ఎన్నికల బరిలోకి దింపాలని కూడా ఆయన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా స్థానిక స్థాయిలో పార్టీ బలం ఏ మేరకు ఉందో పరీక్షించుకోవాలన్న ఉద్దేశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.ఇక రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న వైఎస్ఆర్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో చాలా మంది కార్యకర్తలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, సర్పంచ్ వంటి పదవులకు పోటీ చేయాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్పంచ్ స్థానం కోసం కనీసం 20 లక్షల నుంచి 30 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, గెలిచినా ప్రతిపక్షంలో ఉండటంతో అభివృద్ధి పనులపై ప్రభావం ఉండదన్న భావన కూడా ఉందని చెబుతున్నారు.ఇదే సమయంలో ఆర్థిక పరిస్థితులు కూడా కేడర్‌ను వెనక్కి లాగుతున్నాయని సమాచారం. చాలా మంది చిన్నస్థాయి నాయకులు, కార్యకర్తలు ఇంత భారీ ఖర్చును భరించలేమని భావిస్తున్నారని పార్టీ అంతర్గత చర్చల్లో వెలుగులోకి వస్తోంది. అయితే పార్టీ అధినాయకత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి స్థానంలో పోటీ చేయాల్సిందే అని గట్టిగా సూచిస్తుండటంతో ఇంచార్జిలు సర్దుబాటు మార్గాలను వెతుకుతున్నారని అంటున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న నాయకులు కొంత ఆర్థిక సహాయం అందిస్తారా అనే ఆశతో కొందరు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.రానున్న రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేస్తోంది. అధికార కూటమి ప్రభుత్వం కూడా ఈ ఎన్నికలను తమ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని చూపించే అవకాశంగా చూస్తోంది. అదే సమయంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి, ఎన్నికల్లో ఆధిక్యం సాధించేందుకు వ్యూహాలు రూపొందిస్తోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ కూడా పోటీకి పూర్తిగా సిద్ధమవుతూ ప్రతి గ్రామంలో పోరాటం కొనసాగించాలని భావిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఆర్థిక ఒత్తిళ్లు, అభ్యర్థుల ఎంపిక సమస్యలు పార్టీ వ్యూహానికి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పరుగులు పెడుతున్న పోలవరం పనులు



**ఏలూరు :** పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బహుళార్థక ప్రాజెక్టుగా గుర్తించబడుతోంది. దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ఈ ప్రాజెక్ట్ వివిధ దశల్లో కొనసాగుతూ వస్తోంది. ప్రతిపాదన స్థాయి నుంచి పూర్తిస్థాయి నిర్మాణం వరకు ఇంత భారీ సమయం తీసుకున్న ప్రాజెక్ట్ దేశంలో చాలా అరుదు. అయినప్పటికీ ఇది రాష్ట్ర అభివృద్ధికి జీవనాడిగా భావించబడుతోంది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 2024 నుంచి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని వేగంగా పనులు కొనసాగిస్తోంది. ఈ లక్ష్యంతో వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ప్రాజెక్ట్‌లో కీలకమైన భాగమైన ఎడమ కాలువ పనులు ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయి. గోదావరి నది (జలాలను ఉత్తరాంధ్ర ప్రాంతానికి తరలించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ముఖ్యంగా అనకాపల్లి , విశాఖపట్నం ( ప్రాంతాలకు నీటి సరఫరా అందించేందుకు ఈ కాలువ కీలక పాత్ర పోషించనుంది.ఎడమ కాలువలో నేషనల్ హైవేలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణాలు, ఇతర ఇంజినీరింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ పనులు దాదాపు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.ప్రణాళిక ప్రకారం మరో కొన్ని నెలల్లో ఎడమ కాలువ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత గోదావరి జలాలను అనకాపల్లి వరకు తరలించే ప్రక్రియను ప్రారంభించేందుకు సిద్ధం అవుతున్నారు. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కాలువను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ పనుల్లో ఆలస్యం జరగకుండా ఉండేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని కూడా సూచించారు.ఇక మరో ముఖ్యమైన ప్రాజెక్ట్ వెలిగొండ ప్రాజెక్ట్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. టన్నెల్-2లో 5.2 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేయడం ఒక కీలక మైలురాయిగా భావించబడుతోంది. హెడ్ రెగ్యులేటర్లు, రిటైనింగ్ వాల్ వంటి నిర్మాణాలు కూడా పూర్తి అయినట్లు సమాచారం.అప్రోచ్ ఛానెల్‌లో ఉన్న మట్టిని తొలగించడం, టన్నెల్-1 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ చివరి నాటికి అవసరమైన ప్రధాన పనులు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనుల ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణ మరింత బలపడనుంది.

## దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

-మొదటిపేజీ తరువాయి

కూడా ప్రజలు తెలుసుకోవాలి. సుపరిపాలన వైకుంఠపాళీ కాకూడదన్నదే మా విజ్ఞప్తి. గత పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక 241 కేసులు వేసినా వాటిని పరిష్కరించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. గత పాలకులు జాబ్ క్యాలెండర్ అని దానిని ఎగ్గొట్టారు. మళ్లీ మా ప్రభుత్వం వచ్చాకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అత్యంత పటిష్టంగా ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాం. కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియ చేపట్టాం. 40 వేల ప్రశ్నలు, 25 రకాల ప్రశ్నా పత్రాలు వెరసి ఎక్కడా అక్రమాలు జరక్కుండా చూశాం. కానీ ఫ్రస్టేషన్ లో ఉన్న వైసీపీ పార్టీ దానిని వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఆలోచన చేస్తోంది. వైసీపీ దీనిని వివాదం చేసి సమాజంలో అశాంతిని రేపేందుకు ప్రయత్నాలు చేసింది. జాగ్రత్తగా ఉండబట్టే దీనికి గట్టిగా సమాధానం ఇవ్వగలిగాం. ప్రతిపక్షంలో పరామర్శలకు వెళ్తూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపేసి పొదల్లోకి విసిరేసి పోయారు. కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి హత్యాయత్నం డ్రామాలు ఆడారు. దానిని మాపై నెట్టేందుకు ప్రయత్నించారు. పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి మోటారు సైకిల్ నడుపుతూ ప్రమాదంలో చనిపోతే దానిని కూడా మాపై నెట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. సీసీ కెమెరాల సాయంతో ఈ కుట్రను బట్టబయలు చేయగలిగాం. కడపలో పెద్ద దస్తగిరిని వైసీపీ వారే ఆస్తుల వివాదంలో హత్యచేసి టీడీపీ వారిపై నెట్టేందుకు ప్రయత్నం చేశారు. నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే. అయినా మేం 20 నిముషాల్లో నిందితున్ని పట్టుకున్నాం. వైసీపీ వాళ్లే చేశారు కాబట్టే సాక్షిపత్రికలో ఆ వార్తే రాయలేదు. కేవలం సానుభూతి పొందడానికే ఈ కుట్రపన్నారు. రాక్షసులు, దుర్మార్గులతో యుద్ధం చేస్తూనే సుపరిపాలన యజ్ఞం చేస్తున్నాం. కాకినాడలోనే వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. కానీ వైసీపీ ఆ ఎమ్మెల్సీకి సన్మానాలు చేసింది. ఇంత కుట్రలకు కుతంత్రాలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయమని హెచ్చరిస్తున్నాం. రాజకీయ పార్టీగా ఈ తంతును సరిచేసుకోవాల్సింది పోయి ఎదురు దాడి చేస్తున్నారు.. ఈ తరహా ఘటనల్ని ప్రజలు గమనించాలని నేను కోరుతున్నాను. రాజకీయాల్లో విలువలు చాలా ముఖ్యం. హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని కనీసం పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేయకుండా వెనక తిప్పుకుంటున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటి?

-మొదటిపేజీ తరువాయి

పంచుకున్నారు. పరిశ్రమలు పంచాయతీలకు పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలాగని అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆంధ్రా పేపర్ మిల్స్ రూ.19 కోట్లు బకాయిలు పెట్టిందని గుర్తు చేశారు. విద్యాసంస్థలపై కూడా భారీగా పన్ను బకాయిలున్నాయన్నారు. రాష్ట్రంలో పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయన్నారు.

**అధికారులకు దిశానిర్దేశం**

పన్నులు చెల్లించని కారణంగా ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా ఇబ్బందులు తలెత్తాయన్నారు. పేదలు, కులవృత్తులవారు, చిరుద్యోగులు కూడా పన్నులు చెల్లిస్తున్నారన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పన్నులు కట్టని విషయం ప్రజలకు తెలియదన్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు పవన్ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై సీఎంతో పాటు మంత్రివర్గంతోనూ మాట్లాడతానని పవన్ అధికారులతో చెప్పారు. పల్స్ సర్వే తరహాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నుల వసూళ్ల కార్యాచరణ చేపట్టాలని అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా పవన్ దిశానిర్దేశం చేశారు.

ఏపీలో పంచాయతీల్లో పన్నులు సక్రమంగా వసూలైతే గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, చెత్త వంటి సమస్యలేవీ ఉండవని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పన్నులు చెల్లించకుండా మొండి బకాయిలు పెట్టిన పరిశ్రమలు, విద్యాసంస్థల పంచాయతీ అధికారులు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

“కొన్నిచోట్ల పరిశ్రమల యజమానుల నుంచి రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. పంచాయతీలకు వివిధ రకాల పన్నుల ద్వారా రూ. 5,400 కోట్లు వచ్చే అవకాశముంది. సరిగ్గా వసూలు చేస్తే ఎక్కడా ఎలాంటి సమస్యలుండవు. ఇందులో ప్రధానంగా పేదవర్గాల వారు, వివిధ రకాల కులవృత్తులు చేసుకునేవారు, చిరుద్యోగులు కూడా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నప్పుడు కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే పరిశ్రమలు, విద్యాసంస్థలు ఎందుకు చెల్లించడం లేదు. లాభాలు వచ్చే సంస్థలు పన్నులు చెల్లించకపోతే అధికారులెందుకు చర్యలు తీసుకోవటం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు, అవసరమైతే దీనిపై సీఎం చంద్రబాబుతో పాటు మంత్రివర్గంతో మాట్లాడతాను. పన్ను వసూళ్లపై ఫైల్స్ సర్వే మాదిరిగా మూడు రోజులు వరుసగా డ్రైవ్ చేయాలి.”-పవన్ కళ్యాణ్, ఉపముఖ్యమంత్రి

## ఏఐ హబ్‌గా విశాఖ ఎదుగుదల

-మొదటిపేజీ తరువాయి

డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ వేగంగా ఆవిర్భవిస్తోందన్నారు. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ వంటి ప్రధాన ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలమైన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని వివరించారు. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను నెలకొల్పాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని లేకేశ్? స్పష్టం చేశారు. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక వసతులు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై దృష్టి పెట్టామని వివరించారు.

**విశాఖలో క్యాంపస్‌కు ఆహ్వానం**

ఎయిర్‌ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్? కోరారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు విశాఖలో ఉన్నాయన్నారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఏపీలో ఎయిర్‌ట్రంక్ పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్? (వీఱఅఱర్‌వతీ ూశీఏవంష్ట్ర) విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాల పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, ఏఐ-హైపర్‌స్కేల్ మౌలిక వసతులు, ఏపీని ప్రాధాన్య గమ్యస్థానంగా నిలపడంపై చర్చించారు.



**ప్రతిపాదనలు పరిశీలిస్తాం**

దీనిపై స్పందించిన రాబిన్ ఖుదా ఎయిర్‌ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్, కీలక కస్టమర్ల సేవలు, హైపర్‌స్కేలర్ అవసరాలపై వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**అత్యుత్తమ విధానాలు తెలుసుకున్నారు**

ఎయిర్‌ట్రంక్ సీఈవోను కలవడానికి ముందు లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి తెలుసుకున్నారు.ఎయిర్‌ట్రంక్ సీఈవోను కలవడానికి ముందు లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి తెలుసుకున్నారు.ఎయిర్‌ట్రంక్ సీఈవోను కలవడానికి ముందు లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్‌మెంట్ విధానాలు తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలు సీఎంను అడిగి తెలుసుకున్నారు.ఎయిర్‌ట్రంక్ సీఈవోను కలవడానికి ముందు లోకేశ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో ముంబయిలో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమను లోకేశ్ అందజేశారు. గణేశ్ ప్రతిమను లోకేశ్‌కు సీఎం దేవేంద్ర బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలు, స్కిల్

# ప్రజల సంక్షేమమే మా ప్రాధాన్యత

## - వర్షంలోనూ కొనసాగిన పెన్షన్ పంపిణీలో - బీటెక్ రవి





**పులివెందుల కదిలించే వార్త జూన్1**

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, సోమవారం పులివెందుల మున్సిపాలిటీ, పెద్దకొండప్ప కాలనీ పరిధిలోని భేతెల్ చర్చి లైన్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసిన బీటెక్ రవి. ఈ సందర్భంగాబీటెక్ రవి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెలలో ఒకటో తారీకు ని ఖచ్చితంగా ప్రతి ఇంటికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు కానీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు కానీ నెలకు జీతము సరిగా ఇచ్చే వారు కాదని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి మరియు పెన్షన్ దారులకు ఒకటవ తారీకు ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఇది కూటమి ప్రభుత్వం పేద ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరానికి 33 ,000 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి పెన్షన్ ఇవ్వడం జరగడం లేదని ఒక్క మన ఆంధ్రప్రదేశ్లో మాత్రమే కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్క పేద ప్రజలకి అందించడం జరిగిందని గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారని కానీ నేడు కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ అధిగమించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారని అభివృద్ధిలో ముందుకు పోతుందని తెలిపారులిఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, నల్లాగారి భాస్కర్ రెడ్డి ,తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యదవ్ రాష్ట్ర హజ్ ఉ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాష ,జనసేన భరత్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది,కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరం

## - డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్




**పులివెందుల,కదిలించే వార్త జూన్ 1**

పొగాకు పదార్థాల వినియోగం అనేక ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుందని, ప్రజలు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని నగరిగుట్ట, బాకారాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్ సూచించారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రాంత ప్రభుత్వ పొగాకు నివారణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్, పొగాకు నివారణ విభాగం కౌన్సిలర్ సుమలత జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, నోటి క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకర వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. యువత పొగాకు ఉత్పత్తుల పట్ల ఆకర్షితులు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు మానేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పొగాకు నివారణ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రజలకు పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ లో పొగాకుకు దూరం -- ఆరోగ్యానికి చేరువంపొగాకు మానేద్దాం -- ఆరోగ్యాన్ని కాపాడుకుందాంనోటి క్యాన్సర్‌కు కారణం పొగాకుపొగాకు వద్దు -- ఆరోగ్యమే ముద్దుపొగాకు అలవాటు ప్రాణాలకు ముప్పుఆరోగ్యకర జీవితం కోసం పొగాకుకు గుడ్‌బై చెప్పండియువత భవిష్యత్తు కోసం పొగాకు రహిత సమాజం నిర్మిద్దాం అనే నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ, ఎస్టీఐ,టీబీ కౌన్సిలర్లు,వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, భాగ్యలక్ష్మి, సబ్ యూనిట్ అధికారులు సతీష్ కుమార్,సిద్దయ్య, ఏఎన్ఎం సూపర్‌వైజర్ కృష్ణవేణి, సీడీఎస్ మేనేజర్ వల్లి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అండగా తోడుగా ఉంటా

## - సింహాద్రిపురం మండలంలో పలువురుని పరామర్శించిన ఎంపీ





**సింహాద్రిపురం కదిలించే వార్త జూన్ 1**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొని పార్టీ అండగా నిలబడుతుందని పార్టీ నేతలలో ఎంపీ అవినాష్ రెడ్డి భరోసా నింపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సింహాద్రిపురం మండలంలోనివైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం పులివెందుల నియోజకవర్గం ప్రెసిడెంట్ మూల్లా బషీర్ ఇటీవల బెంగళూర్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతని నివాసం వెళ్లి కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వైఎస్ అవినాశ్ రెడ్డి విశయం తెలుకొని పరామర్శించారు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుంటూ అదేరపడవద్దు పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. వాటిలో భాగంగా వి సుదర్శన్ రెడ్డి కుమారుడు బబ్లు వివాహం ఇటీవల జరింది. వారి ఇంటి వద్దకు వెళ్లి నూతన ఆ దంపతులను ఆశీర్వదించారు. అలాగే కె నజీర్ కిడ్నీ సమస్యతో బాధ పడుతుంటే ఆయన్ను పరామర్శించారు . అనంతరం పైడి పాలెం లో వైసిపి కార్యకర్త మరణించారు. ఆ కుటుంబాన్ని పరమర్శించరు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపిపార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు వైఎస్ జగన్ 'జగన్ 2.0' పేరుతో కార్యకర్తలకు అండగా ఉండేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఎవరు అధైర్యపడవద్దు రాబోయే కాలం మనదే అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని దిశా నిర్దేశం చేస్తూ పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ పరామర్శించారు.ఈ కార్యక్రమంలోసింహాద్రిపురం మండల ఇంచర్జ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామమోహన్ రెడ్డి ( బాబు వైసిపి శ్రేణులు కిషోర్ రెడ్డి , అరవిందనాత రెడ్డి రాజగోపాల్ రెడ్డి సర్పంచ్ రామమోహన్ ఎంపీటీసీ జాఫర్ ముల్లా ముజ్బుర్ తది తరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఘనంగా మలేరియా అవగాహన,

## - ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ







**పులివెందుల రూరల్ కదిలించే వార్త జూన్ 1**

పులివెందుల పట్టణంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని, అలాగే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ర్యాలీ నిర్వహించారు. నగరిగుట్ట వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రతిష్య, బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంత కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన నినాదాలు చేశారు.

### ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ స్నేహ ప్రతిష్య, డాక్టర్ శాంత కుమార్ మాట్లాడుతూ.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం:లి వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో దోమలు ప్రబలకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ నీటి ద్వారానే మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర జ్వరాలు వ్యాప్తి చెందుతాయని హెచ్చరించారు.పొగాకు రహిత సమాజం: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ... ధూమపానం, పొగాకు నమలడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని చెప్పారు. యువత ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు.ఉచిత వైద్య సేవలు: ప్రభుత్వ ఆసుపత్రులలో మలేరియా నిర్ధారణ పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

### మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ...

దోమల నివారణ చర్యలు: జూన్ నెలను మలేరియా వ్యతిరేక మాసంగా పాటిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం 'డ్రైడే' గా పాటించి ఇంట్లోని నీటి తొట్టెలు, కూలర్లు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. నిఘా మరియు స్ప్రేయింగ్: దోమల లార్వాలను అంతమొందించేందుకు యాంటీ-లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. రాత్రి వేళల్లో దోమతెరలు వాడటం ద్వారా మలేరియా బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, సూపర్‌వైజర్ కృష్ణవేణి, పొగాకు నియంత్రణ కౌన్సిలర్ సుమలత, టీబీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఐసీటీసీ కౌన్సిలర్ బాబా వల్లీ, వెంకటసుబ్బయ్య, స్నేహిత అమృత హస్తం రాజు మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటల్ బిహారి వాజ్పేయి

## - విగ్రహా ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులే
## - నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులు తరలి రావాలి
## - బిజెపి తాలూకా అధ్యక్షుడు నవీన్



పులివెందుల కదిలించే వార్త అర్బన్ జూన్ 1

పులివెందులలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని పులివెందుల బిజెపి తాలూకా అధ్యక్షుడు నవీన్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూదేశం కోసం అంకితభావంతో సేవలందించిన మహానేతకు ఘన నివాళిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. 6 తేదీ సాయంత్రం 04:00 బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, బిజెపి నాయకులు, హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులు, బిజెపి నాయకులు తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



పులివెందుల కదిలించే వార్త జూన్ 1

పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మా భిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనం తరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తాము.

## - ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.
## - ముసల్ రెడ్డి పల్లెలో బోర్ వెల్‌ను ప్రారంభించిన బీటెక్ రవి.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 01 వేంపల్లె మండలంలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామంలో నూతనంగా వేసిన బోర్ వెల్ ను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముసల్ రెడ్డి పల్లె ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించే దిశగా ఈ బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది గృహ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడమే తమ ప్రాథమిక లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎటువంటి రాజీ పడకుండా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తామని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి రెడ్డి, రాముని రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ అసెంబ్లీ షబ్బీర్, దేవల చంద్రశేఖర్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లు పంపిణీ

## - జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాష




కమలాపురం కదిలించే వార్త (జూన్ 01)

కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్న పకీరు వీధిలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్ పంపిణీ చేసిన జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా ఈయన వెంట పల్లె రామ సుబ్బారెడ్డి. దాది రామయ్య లతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులు. వితంతువులకు. వికలాంగులకు పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీ నుండి అనగా తెలుగు దేశం పార్టీ అదికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగా అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వబోతున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్తగా పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది కావున అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు జోరున వర్షం పడుతున్నా పెన్షన్ దారుల ఇంటికి వచ్చి పెన్షన్ లు పంపిణీ చేసిన ఖాదర్ బాషా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

**- పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి**

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మారెడ్డి లతా రెడ్డి**





**పులివెందుల కదిలించే వార్త జూన్ 1** పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లిపులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి సుమారు రూ. 23,33,409 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ,లిసమాజంలోని నిరుపేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభు త్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసానిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడమే లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్య కర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొ న్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పట్ల లబ్ధిదారులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందేలా చొరవ చూపిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నీలం సంజీవరెడ్డికి భారతరత్న ఇవ్వాలి.

**- నర్రెడ్డి తులసి రెడ్డి.**



**వేంపల్లె వదిలించే వార్త జూన్ 01**

స్వర్గీయ నీలం సంజీవరెడ్డికి ఇప్పటివరకు దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రధానం చేయకపోవడం అన్యాయమని,కనీసం ఇప్పుడైనా ఆయనకు భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం కడప జిల్లా వేంపల్లి లో స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 30వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాలలో స్వర్గీయ సంజీవరెడ్డి ఒక విశిష్టమైన, విలక్షణమైన నాయకుడని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా, భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి,పటిష్టతకు సంజీవరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఒక ప్రధానమంత్రి పదవి తప్ప సంజీవరెడ్డి అన్ని పదవులు అలంకరించారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా,లోక్సభ స్పీకర్ గా, భారత రాష్ట్రపతిగా ఇలా అన్ని పదవులు ఆయన అలంకరించారు. సంజీవరెడ్డికి పదవులు అలంకారం కాదు. పదవులకే ఆయన అలంకారం. ఆయన గొప్ప పరిపాలనా దక్షుడు. శ్రీశైలం డాం, నాగార్జునసాగర్,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సంజీవరెడ్డి మానస పుత్రికలు. రాజకీయాలలో నైతిక విలువలకు ఆయన ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. బస్సుల జాతీయకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతికూలంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసినందుకు ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. స్పీకరు నిష్పాక్షికంగా ఉండాలి అన్న ఉద్దేశంతో లోక్సభ స్పీకర్ అయిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. బాబు రాజేంద్రప్రసాద్ మొదలుకొని ద్రౌపది ముర్ము వరకు ఇప్పటివరకు 15 మంది రాష్ట్రపతులు అయ్యారు.అందులో ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఒక్క సంజీవరెడ్డి మాత్రమే. స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు మాన్యుడు,అసామాన్యుడు కాగలరని సంజీవరెడ్డి నిరూపించారు. రైతు బిడ్డ రాష్ట్రపతి కాగలరని, ఒక పల్లెటూరిగా వాసి ఢిల్లీ వాసి అయి దేశాన్ని పరిపాలించగలరని సంజీవరెడ్డి నిరూపించారు. మొక్కల్లో సంజీవని మొక్క శ్రేష్టమైనది. అలాగే రాజకీయ నాయకుల్లో సంజీవరెడ్డి శ్రేష్ఠుడు. నిక్కమైన మంచి నీలం వంటి వాడు నీలం సంజీవరెడ్డి.

**భారతరత్న.**

ఇప్పటివరకు దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని భారత ప్రభుత్వం 53 మందికి ఇవ్వడం జరిగింది . అందులో స్వర్గీయ నీలం సంజీవరెడ్డి లేకపోవడం దురదృష్టం.15 మంది రాష్ట్రపతుల్లో 6 మందికి భారతరత్న ప్రధానం చేయడం జరిగింది . అందులో నీలం సంజీవరెడ్డి లేరు. ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి లేకపోవడం శోచనీయం . తమిళనాడు నుంచి తొమ్మిది మందికి భారతరత్న పురస్కారం ప్రధానం చేయడం జరిగింది . ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరు కూడా లేరు. ఇప్పటికైనా భారత ప్రధానమంత్రి, భారత ప్రభుత్వం ఆలోచించి స్వర్గీయ నీలం సంజీవరెడ్డికి,స్వర్గీయ ఎన్టీఆర్ కు భారతరత్న ప్రధానం చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బద్రీనాథ్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను బాధ్యతగా పరిష్కరిస్తా

**- మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**- టిడిపి సీనియర్ నేత తుగుట్ల మధుసూదన్ రెడ్డి**



**పులివెందుల కదిలించే వార్త జూన్ 1**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఏ సమస్య తలెత్తిన బాధ్యతగా స్వయంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి సీనియర్ నేత తూగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారంపులివెందుల మున్సిపాలిటీలోని సరస్వతి విద్యా మందిరం నందు 29వ వార్డులో డ్రైనేజీ మురికి నీరు సమస్య తెలెత్తగా విషయం టిడిపి నేత తుగూట్ల మధుసూదన్ రెడ్డి దృష్టికి వచ్చిన తక్షణమే అక్కడికి వెళ్లి సమస్య స్వయంగా వీక్షించి వెంటనే మున్సిపల్ అధికారులకు తెలిపి డ్రైనేజ్ క్లీనర్ ట్యాంక్ ని తెప్పించి అక్కడికక్కడే సమస్య ను దగ్గరుండి పరిష్కరించారు. ఈ సందర్భంగా తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు ఎదురయ్యే ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కార మార్గం చూపుతానని,ప్రజా సేవ అనేది నిస్వార్థమైన మరియు అత్యుత్తమమైన బాధ్యత అని, సమాజ సంక్షేమం, అభివృద్ధి మరియు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయడమే నిజమైన ప్రజా సేవ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ విద్యా మందిర ప్రాంతవాసులు డ్రైనేజ్ సమస్య పట్ల సత్వరమే స్పందించి పరిష్కార మార్గం చూపిన తూగుట్ల మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాబోవు రోజులు మనవే -ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంది

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి**

**- ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి**





**పులివెందుల కదిలించే వార్త జూన్ 1**

మేనిఫెస్టో అమలులో అలసత్వం వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని రానున్నవి మంచి రోజులేనని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బాల్లో అవినాష్ రెడ్డి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు పార్టీ అభ్యున్నతికి నాయకులు కార్యకర్తలు అనుసరించవలసినటువంటి విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు వాటిలో భాగంగానే కూటమి ప్రభుత్వం ఆర్భాటపు హంగులతో అనాలోచిత నిర్ణయాలతో సంక్షేమ అమలులో అభాసపాలవుతున్నారని, మేనిఫెస్టో అమలులో ఇప్పటికీ అలసత్వం వహిస్తున్నారని వాటిలో భాగంగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి తదితర సంక్షేమాల అమలుపై ఆలోచన లేని విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ప్రజలందరూ దీన్ని గమనించి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నగరపాలక సంస్థకు 28వినతులు. ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త జూన్ 1

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 18 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా పిఎస్ 4 వెనుక వీధిలో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, కొంకచెన్నయ్య గుంట లో నీటి కనెక్షన్లు ఇచ్చి, రోడ్లు వేయాలని, గోదా దేవి 80 అడుగుల మార్గంలో 9సెంట్లు పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ వద్ద ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న అనధికారిక షాపులు తొలగించాలని, కొరమేను గుంటలో మట్టి రోడ్డు గుంతలమయం అయినది బాగుచేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, చిన్న బజార్ వీధిలో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్టు తొలగించాలని, పోస్టల్ కాలనీ లో ప్రజల అవసరార్థం బోర్ వేయించాలని, రెడ్డి అండ్ రెడ్డి కాలనిలో భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందుతున్న ఆవులు.

**- భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్.**



వేంపల్లె కదిలించే వార్త జూన్ 01వేంపల్లె పట్టణంలోని పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆవులు మృతి చెందుతున్నాయని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలఆవరణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని మృతిచెందిన ఆవుకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఇరవై ఆవులు మృతి చెందాయని పలుమార్లు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ట్రాఫిక్కు అంతరాయం గా ఉన్నాయి వాటిని గోశాలలకు తరలించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా కాలయాపన చేస్తున్నారని అన్నారు.గోవులలో సమస్త దేవతలు నిక్షిప్తమై ఉన్నాయని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు. హిందువులు దేవతలకు ప్రతిరూపాలుగా ఆవులను ఆరాధిస్తారని అటువంటి ఆవుల విషయంలో హిందువుల మనోభావాలను గౌరవించకుండా వాటి మృతికి కారణం అవుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నా అన్నారు. ప్రజల వద్ద ముక్కు పిండి పన్నులు వసూలు చేయడం లొ ఉన్న శ్రద్ధ ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యలమీద లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గౌస్, వృషబాచలేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు సుబ్రహ్మణ్యం విశ్రాంత పశువైద్యాధికారి నక్కా రాజారామ్ పంచాయతీ సానటరీ ఇన్స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె .ఉషశ్రీ.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 01

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కె.ఉషశ్రీ పదవి బాధ్యతలు చేపట్టినట్లు కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలియజేశారు. డాక్టర్ కె.ఉషశ్రీ వృక్షశాస్త్రం విభాగాధిపతిగా కాకినాడ జిల్లా పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రమోషన్ మీద ప్రిన్సిపాల్ గా రావడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం సహాయంతో కృషి చేస్తానని తెలియజేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తల్లిదండ్రులు మీ పిల్లలను చేర్పించి వారి అభివృద్ధికి దోహదపడాలని తెలియజేశారు.

## తిరుపతి--రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం ఎంపీ ఎమ్మెల్యే




తిరుపతి కదిలించే వార్త 1 జూన్ తిరుపతిలో రైల్వే స్టేషన్ లో నం. 17433/17434 తిరుపతి--రక్సౌల్ ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం ఉదయం తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు.గతంలో ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సేవను ఇప్పుడు శాశ్వత ఎక్స్‌ప్రెస్ రైలుగా ప్రవేశపెట్టారు. తిరుపతి నుంచి రేణిగుంట, కడప, గుంతకల్, సికింద్రాబాద్, బిలాస్‌పూర్, రాంచీ మార్గాల మీదుగా సుమారు 2,795 కి.మీ. 59 గంటలు ప్రయాణించి రక్సౌల్ల చేరుకుంటుంది.ఈసందర్భంగా డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఇన్చార్జి స్టేషన్ డైరెక్టర్ మోహన కృష్ణ మాట్లాడుతూ, తిరుపతికి వచ్చే యాత్రికులకు ఈ రైలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, గతంలో నడిచిన ప్రత్యేక రైలుతో పోలిస్తే రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైలులో టికెట్ చార్జీలు సుమారు 1.3 రెట్లు తక్కువగా ఉండటంతో ప్రయాణికులకు ఆర్థికంగా కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో గుంతకల్ మండల వాణిజ్య అధికారి, స్టేషన్ డైరెక్టర్ మోహనకృష్ణ స్టేషన్ మేనేజర్ చిన్న రెడ్డప్ప, కమర్షియల్ విభాగం సీసీఐ శ్రీకాంత్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 1** జూన్ తిరుపతిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ఉదయం తిరుపతి పట్టణంలోని ముత్యాలరెడ్డి పల్లిలో గల దుర్గా నగర్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., సామాజిక భద్రత కల్పించే ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్షేమ పథకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క జిల్లాకే నెలకు సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలలో ఒకటని పేర్కొన్నారు.జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో సామాజిక భద్రతా పెన్షన్లను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచినట్లు తెలిపారు.తిరుపతి నియోజకవర్గంలో 18,303 మంది లబ్ధిదారులకు వివిధ కేటగిరీల కింద ప్రతి నెలా రూ.8 కోట్ల 19 లక్షల మేర పెన్షన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి



వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమమని అన్నారు.లబ్ధిదారులందరూ ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అదనపు ఖర్చులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద స్మశాన వాటికకు స్థలం కేటాయించవద్దు

## - తహశీల్దారుకు రైతులు వినతిపత్రం

**వేంపల్లె కదిలించే వార్త జూన్ 01**

వేంపల్లె పాపాగ్ని నదిలోని అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద ఆర్యవైశ్యల కొరకు శవదహన ఘాట్ ను ఏర్పాటు చేయవద్దని రైతులు కోరారు. సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తాహసిల్దారు మోహన్ కృష్ణకు అలిరెడ్డిపల్లె, తూపల్లె, ఎగువ తూపల్లె గ్రామాలకు చెందిన రైతులు, నాయకులు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించవద్దని వినతి పత్రం అందజేశారు. పాపాగ్ని నదిలోని అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద ఆర్యవైశ్యల కొరకు శవ దహన ఘాట్ ను ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ జరుగుతున్నట్లు తెలిసిందని తెలిపారు. బ్రిడ్జి వద్ద శవ దహన ఘాట్ ఏర్పాటు చేస్తే మూడు గ్రామాల ప్రజలకు, అ ప్రాంతంలో పంటలు సాగు చేసే రైతులకు, ఎద్దుల కొండపైకి వెళ్లే భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. వేంపల్లె నుండి మూడు గ్రామాలకు వెళ్లేందుకు అ రహదారి తప్పా ఇతర రహదారి లేదని తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా అలిరెడ్డిపల్లె, తూపల్లె, ఎగువ తూపల్లె గ్రామాల ప్రజలతో పాటు రైతులు, విద్యార్థులు కూడ అ రహదారి వెంట తిరుగుతుంటారని తెలిపారు. అలిరెడ్డిపల్లె రహదారిలోని బ్రిడ్జి వద్ద శవ దహన ఘాట్ ఏర్పాటు చేస్తే రహదారిలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశం ఉందని తాహసిల్దారు దృష్టికి తెచ్చారు. ఎద్దుల కొండపై ఏడాది ఒక్కసారి ఉత్సవాలు జరుగుతాయని అ సమయంలో అన్నదాన కార్యక్రమాలు కూడ భక్తుల కొరకు అ స్థలంలో ఏర్పాటు చేసేందుకు వీలు ఉంటుందని తెలిపారు. పండించిన పంటలను నూర్పిడి చేసుకొనేందుకు అస్థలం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రజలను, రైతులను, విద్యార్థులను, భక్తులను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి వద్ద శవ దహన ఘాట్



కొరకు స్థలం కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. దీంతో స్పందించిన తాహసిల్దారు మోహన్ కృష్ణ ఇంకా ఆర్యవైశ్యల కొరకు తాము శవదహన ఘాట్ కు స్థలం కేటాయించలేదని తెలిపారు. ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా స్థలం కేటాయిస్తామని తాహసిల్దారు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, వెంకటనారాయణ రెడ్డిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. గమనిక – ఫోటో – అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద స్మశాన వాటికకు స్థలం కేటాయించి వద్దని తాహసిల్దారు మోహన్ కృష్ణకు వినతి పత్రం ఇస్తున్న రైతులు

# కసాయి చేతుల్లో బలి అయిపోయిన

## - చాన్ బాషా ఆశయాలను నెరవేర్చాలి...

## - మైనార్టీల హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన చాన్ బాషా..

## - ఆప్ కి అవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బుల్ భాష పిలుపు..

**కడప జూన్. 1 కదిలించే వార్త**

మైనార్టీల హక్కుల కోసం వెనుకబడిన పేద ప్రజల కోసం తనదైన శైలిలో పదిమందిని ఏకం చేసి అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లిన చాన్ బాషా ఆశయాలను నేటి సమాజం నెరవేర్చాలని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం తమ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆప్ కి ఆవాజ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాన్ భాష వర్ధంతి సభ నిర్వహించారు ముందుగా చాన్ బాషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మక్బూల్ భాష మాట్లాడుతూ,గత సంవత్సరం 2025 జూన్ ఒకటో తేదీన అశోక్ నగర్ లో ఒక మిత్రుని ఇంటిలో జరుగుశుభ కార్యక్రమానికి పోయిన సందర్భంగా చాంద్ భాషా హత్యకు గురయ్యారు. ఈరోజు నగరంలో ప్రశాంతంగా తిరుగుతున్నారు అని ఆయన అన్నారు. చాన్ బాషా ఏ సామాజిక వర్గం కోసం పనిచేయాలని కోరుకొని ఉన్నారో ఆ ఆశయాలను నెరవేర్చటం కోసం ఆప్ కి ఆవాజ్ పనిచేస్తుందని ఆయన అన్నారు. చాన్ భాష కలలుగన్న కలలను నిజం చేయటం కోసం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ముందుంటుందని ఆయన అన్నారు. ఈరోజు చాన్ బాషా మన ఎదుట లేకపోయవచ్చు కానీ అనుకున్న ఆశయాలను మనమందరం నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉండాలని అలా నెరవేర్చినప్పుడే చాన్ భాషకు నిజమైన నివాళి అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్ కీ అవాజ్




జిల్లా అధ్యక్షులు షాజహాన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మౌలా రసూల్ అబిద్ ఇమ్రాన్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

# ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫ్యాక్టరీల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకత్వం.

**కడప జూన్. 1 కదిలించే వార్త** కడప నగరం సౌత్ జోన్ పరిధి 5వ డివిజన్ లో ఉన్న ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫ్యాక్టరీల యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కడప అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర కి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సౌత్ జోన్ కార్యదర్శి పగడపూల మల్లికార్జున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఎస్టేట్, రాజీవ్ గృహకల్పన టిట్కో ఇళ్ల సమీపంలో గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో నివాస గృహాలు ఏర్పాటు చేశారన్నారు. నివాస గృహాలకు పక్కనే శిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీ, చైతన్య కెమికల్, జ్యోతి కెమికల్, పీవీసీ కెమికల్, భార్గవ్ కెమికల్ కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలు మరియు కెమికల్ ఫ్లోరైడ్ నీటిలో కలుషితమై ఇళ్ల చుట్టూ ఎక్కువ మోతాదులో చేరడం ద్వారా జీవన స్రవంతికి ఎంతో ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజలు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ కెమికల్ ద్వారా మెదడు సంబంధిత వ్యాధులు, నరాల బలహీనత, విష జ్వరాలు వ్యాపించే పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. వర్షం వస్తే ఆ కాలనీ మొత్తం కెమికల్ నీటితో చెరువు రూపం దాల్చుతుందన్నారు. దాని నుంచి వచ్చే దుర్వాసనతో తిండి తినలేనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. తిని,తినక సంపాదించుకొని కట్టుకున్న ఇళ్లను వదిలి వెళ్ళవలసినటువంటి పరిస్థితులు దాపరిస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారని కేవలం అక్కడ నివసించేది పేద కుటుంబాలన్నారు. అనారోగ్యంతో, విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలియజేశారు. ఆ ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాలు నుంచి శాశ్వత పరిష్కారం చూపి ప్రజల ఆరోగ్యాలు కాపాడే విధంగా చొరవ చేయాలని అడిషనల్




కమిషనర్ కి తెలియజేశామన్నారు.అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర గారు స్పందిస్తూ తక్షణమే ఫ్యాక్టరీల యజమాన్యం పై చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని భవిష్యత్తులో మరల పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం చేపడతామని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రమేష్, శ్రీనివాసులు, వెంకటయ్య మహ్మద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాలకు నివాళి చైర్మన్ కళాకారులు

**తిరుపతి కదిలించే వార్త జూన్ 1** తిరుపతిలోతమ అభిమాన గాయకున్ని స్మరించుకుంటూ ఆయన అభిమానులు ప్రతి నెల ఒకటవ తారీఖున ఆయన విగ్రహానికి మంచినీటితో శుద్ధి చేసి పుష్పాంజలతో నివాళి అర్పిస్తున్నారు. తిరుపతిలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఘంటసాల అభిమానులు ఆయన స్మరించుకుంటూ స్థానిక వివి మహల్ రోడ్ లోని ఆయన విగ్రహానికి ప్రతి నెల ఒకటో తారీఖున మంచినీటితో శుద్ధిచేసి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారు అందులో భాగంగా నేడు రాయలసీమ రంగస్థలి సభ్యులు ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఘంటసాల అభిమాని వెంకట్రావు ని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాల ను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ సభ్యులుతొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, చిత్రపు హనుమంతరావు,




ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పోలే జనార్ధన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, పురోహితుడు సురేష్ స్వామి, తులసి రామ్ నాయుడు, , రామకృష్ణ మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి. -- దళిత మిత్ర సంఘం



కడప, జూన్ 1 కదిలించే వార్త

దళితులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని దళిత మిత్ర సంఘం ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కడప జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం కడపలోనీ అంబేద్కర్ నగర్ లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కడప జిల్లా కన్వీనర్‌గా చెవిటివాండ్ల బాబును నియమించినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో దళితులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వు స్థానాలను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో దళితులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయానికి అవసరమని పేర్కొన్నారు. అనంతరంనూతన జిల్లా కన్వీనర్ చెవిటివాండ్ల బాబు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ రుణాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే భూమిలేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు భూమి కొనుగోలు పథకం ద్వారా వ్యవసాయ భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మురహరి ప్రవీణ్ కుమార్, కొమ్ము శ్రీనివాసులు, మురారిచింతల శ్రీనివాసులు, కె. సత్యానంద తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చెరువులోని సర్వే నెంబర్ 1169, 1170 లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆర్డిఓ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు

## - మండల సర్వేయర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డీవో చంద్రమోహన్



కడప జూన్ 1కదిలించే వార్త

సర్వే నెంబర్ 1169, 1170లోని నాగుల చెరువు ఆక్రమించి కంచె వేసిన కబ్జాదారులపై చర్యలు తీసుకొని కంచెను తొలగించి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) చంద్రమోహన్ కి సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జకరయ్యలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం పోరుమామిళ్ల బైపాస్ నందు సర్వేనెంబర్ 1169, 1170 లోని నాగల చెరువు భూమిని లాహిరి మెడికల్ షాప్ యజమాని రాధాకృష్ణ,అతని అనుచరులు ఆక్రమించి కంచె వేస్తూ ఇదేంటని ప్రశ్నించిన వారిపై తన ధన బలాన్ని, పలుకుబడిని ఉపయోగించి వ్యవస్థలను ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. లిబరేషన్ పార్టీ నాయకులు ఈ ఆక్రమణ విషయాన్ని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా మే 5వ తేది సాయంత్రం నాలుగు గంటలకు సర్వేకి ఇరుపక్షాలు హాజరు కావాలని నోటీసులు ఇవ్వగా రాధాకృష్ణ హాజరు కాలేనని వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వగా లిబరేషన్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల సర్వేయర్ సమక్షంలో సదరు స్థలంలో ఆక్రమణ విషయంపై చర్చిస్తున్న క్రమంలో బద్వేల్ అర్బన్ ఎస్ఐ, పోలీసులు హఠాత్తుగా అక్కడికి వచ్చి బలవంతంగా తనను, మా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఈ విషయాలను చిత్రీకరిస్తున్న మండల సర్వేయర్ సెల్ ఫోన్స్ సైతం లాక్కుని అక్రమ కేసులు బనాయించారంటే ఈ వ్యవస్థలు ఎవరి కోసం పని చేస్తున్నాయో అర్థం చేసుకోవాలని ఆయన విమర్శించారు.బద్వేల్ ఆర్డీవో గారిని కలిసి వివరించగా మండల సర్వేయర్ ను విచారించి తక్షణమే రెండవ నోటీస్ ఇచ్చి సదరు భూమిని రీ సర్వే చేసి ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకొని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన మండల సర్వేయర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే సర్వే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ ఏరియా కమిటీ సభ్యులు విజయరావు, నారాయణ, గంటా మహబూబ్బాషా, రమణ, శాంసన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు రైల్వే స్టేషన్ ను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం

## - ఈస్ట్ కోస్టల్ పరిధిలోకి చిత్తూరు రైల్వే స్టేషన్ రావడం హర్షణీయం

## - చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు


## - ప్రధాని మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన పార్లమెంటు సభ్యులు




చిత్తూరు కదిలించే వార్తా జూన్ 1 చిత్తూరులో జిల్లా కేంద్రంలోని చిత్తూరు రైల్వే స్టేషన్ను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఆంధ్రుల దశాబ్దాల కలకు సాకారం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి విశాఖ కేంద్రంగా 18వ రైల్వే జోన్ ఆవిర్భావించిఃది. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు రైల్వే స్టేషన్ను సందర్శించారు.రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఇందుకోసం అహర్నిశలు శ్రమించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల చిరకాల కల విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాకారం అయ్యిందన్నారు. 2019 ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రకటన చేసినా, గత వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందనీ,. భూములు అప్పగించాలని కేంద్రం ఎన్ని సార్లు కోరినా పట్టించుకోలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఏపీ సీఎం చంద్రబాబు చొరవతో విభజన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగడం, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తరపున విశాఖ రైల్వే జోనల్ కోసం తన వంతు కృషి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును రైల్వే అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.అలాగే తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ, తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా రైల్వే కూలీలు, రైల్వే సంఘాల నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిత్తూరు ఎంపీకి వినతులు సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతానని తెలియజేశారు.

# డీఎస్సీ అక్రమాలపై అనంత 'యువజనాగ్రహం'

-- అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన
-- భారీగా తరలివచ్చిన యువజన విభాగం నేతలు, కార్యకర్తలు
-- ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అంటూ నినాదాలు
-- ఆందోళనలో పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
-- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్
-- మెరిట్ లిస్ట్, ఎంపిక వివరాలు వెల్లడించకపోవడం ఏంటి?
-- నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలని అనంత డిమాండ్
-- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా చేతగాని, పనికిమాలిన దద్దమ్మ
-- యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు
-- అక్రమాలకు బాధ్యత వహించి నారా లోకేష్ రాజీనామా చేయాలి
-- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేత



అనంతపురం, కదిలించే వార్త, జూన్ 1 :
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ--2025లో అక్రమాలు జరిగాయంటూ వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం నేతలు ఆరోపించారు. అభ్యర్థులకు న్యాయం చేయడంతో పాటు డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. పెద్ద ఎత్తున యువజన విభాగం నేతలు, కార్యకర్తలు హాజరై కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా "ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అంటూ" నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. "కూటమి పాలనలో లోకేష్‌కు ఉద్యోగం..నిరుద్యోగులకు శఠగోపం".. "నిరుద్యోగుల పొట్టగొట్టడం..సిగ్గుసిగ్గు.." అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. ఆ తర్వాత కలెక్టరేట్ ఎదుట బైఠాయించి డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా దుర్వినియోగం, అర్హతలేని వారికి ఉద్యోగాల కేటాయింపు, పేపర్ లీకేజీ ఆరోపణలు, ఫేక్ సర్టిఫికెట్లతో ఎంపికలు జరిగిన అంశాలపై సీబీఐ దర్యాప్తును కోరారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు.

### నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలి : అనంత వెంకటరామిరెడ్డి



యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనలో వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.. లేని పక్షంలో రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ముఖ్యమంత్రి అయ్యాక మోసం చేశారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో బీజేపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చి మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని మండిపడ్డారు. ఎన్నికల ముందు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి తీరా 16 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని.. తీరా డీఎస్సీ ప్రక్రియలోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిరుద్యోగ యువత పట్ల కూటమి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించిందని, డీఎస్సీలో మెరిట్ జాబితా ప్రకటించకపోవడం ఏంటని ప్రశ్నించారు. లక్షలాది రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత, విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షకు సంబంధించి పేపర్ లీకేజీ బయటపడిందని, రాష్ట్రంలో డీఎస్సీలో అక్రమాలు బయటపడ్డాయన్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో 1.35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని గుర్తు చేశారు. దేశంలో ఏ పరీక్షలు జరిగినా మెరిట్ లిస్ట్ విడుదల చేస్తారని, కానీ ఏపీలో మాత్రం డీఎస్సీ పరీక్షలకు సంబంధించి మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు నిజాయితీ ఉంటే తక్షణం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేసి సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

### విద్యాశాఖ మంత్రిగా చేతగాని దద్దమ్మ : సాకే చంద్రశేఖర్

రాష్ట్రంలో చేతగాని, పనికిమాలిన దద్దమ్మ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. బాగా చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని యువత భావిస్తే డీఎస్సీ పేరుతో అక్రమాలకు పాల్పడి యువత ఆశలపై నీళ్లు చల్లారని తెలిపారు. ఎన్నికలకు ముందు యువగళం పేరుతో నారా లోకేష్ అనేక హామీలు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక అడుగడుగునా యువతను మోసం చేస్తున్నారని మండాపడ్డారు. తండ్రీకొడుకులు ఇద్దరూ డీఎస్సీపై తొలి సంతకం చేశారని, పరీక్షల నిర్వహణంలో విఫలం అయ్యారన్నారు. పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. రాష్ట్రంలోని యువతను కూడా ఓట్లు వేయించుకుని మరీ వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. డీఎస్సీ మెరిట్ లిస్ట్ విడుదల చేయకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. డీఎస్సీ అక్రమాలపై మాట్లాడితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. యువత తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో యువతే మిమ్మల్ని



జుట్టుపట్టుకుని రోడ్డు మీదకు ఈడ్చుకొస్తుందని హెచ్చరించారు. నిరుద్యోగుల తరఫున శాంతియుత నిరసన తెలుపుతుంటే పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. "విద్య, వైద్యం అనేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానమైతే.. మద్యం, గంజాయి చంద్రబాబు విధానమని.. బోత్ ఈజ్ నాట్ సేమ్" అంటూ నారా లోకేష్‌కు చురకలంటించారు. విద్యాశాఖలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, రామాంజి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సురేష్, వంశీ, బిల్లే నాగార్జున, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ బషీద్, తలారి చరణ్, బసవన్న గౌడ, భాస్కర్‌రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస గురుదత్త, ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, యువజన విభాగం నేతలు మసూద్, మైను, హర్ష, నగేష్, రాంభూపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జగదీష్, రెడ్డి సాహిత్, నరేంద్ర, రిజ్వాన్, రోహిత్, మనోజ్, సూర్య, చరణ్, షాషు, కోడూరు రాము, సాయి, అఫ్రీది, మాజీ మేయర్ వసీం, వైసీపీ నేతలు అనంత చంద్రారెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, పామిడి వీరాంజనేయులు, కొండ్రెడ్డి ఓబిరెడ్డి, వెన్నం శివారెడ్డి, ఇసాక్, సైఫుల్లా బేగ్, రమణారెడ్డి, సంపంగి రామాంజినేయులు, నరేంద్రరెడ్డి, మహేష్‌రెడ్డి, కైలాష్, సాకే చిరంజీవి, గుజ్జల శివయ్య, హరి, మనోజ్, తబ్రేజ్, కిరణ్, విష్ణువర్ధన్, అమ్మవారిపేట శ్రీకాంత్, సతీష్, శ్యాం, షెక్షా, కుమార్ తదిరుతులు పాల్గొన్నారు.



## పోలవరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి అప్పారావుకు టీడీపీ నాయకుల శుభాకాంక్షలు.



కదిలించే వార్త, పోలవరం జూన్ 01 పోలవరం పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి అప్పారావును టీడీపీ మండల అధ్యక్షుడు మంగిన వెంకటరమణ (కొండ) సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంగిన వెంకటరమణ మాట్లాడుతూ, పోలవరం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంలో ఎస్సై అప్పారావు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువై సేవలందించాలని ఆయన పేర్కొన్నారు.ఎస్ఐ పి. అప్పారావు మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల రాజా, నీటిపారుదల సంఘం అధ్యక్షుడు పాదం ప్రసాద్, పట్నాల నారాయణరావు ఎక్స్ సర్పంచ్ అల్లూ జగన్, నునకాని రాంబాబు, కోడి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీను ఎక్స్ సర్పంచ్ రాఖీ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి అప్పారావుకు శుభాకాంక్షలు తెలిపారు

## రైల్వే పట్టాల పక్కన ఈ చిన్న బాక్సులు ఎందుకుంటాయి..? వీటి ఉపయోగం ఏంటో తెలుసా..

రైలు ప్రయాణం ప్రతీఒక్కరూ చేసి ఉంటారు. అయితే రైళ్లలో వెళ్లేటప్పుడు ట్రాక్ పక్కన సిల్వర్ బాక్సులను మీరు చూసి ఉంటారు. వీటి గురించి చాలామందికి తెలియదు. ఇవి అసలు పట్టాల పక్కన ఉంటాయి.. వీటి వల్ల లాభాలేంటి అనేది తెలియక తికమకపడుతుంటారు.భారతదేశం అతి పెద్ద రైల్వే నెట్ వర్క్‌ను కలిగి ఉంది. దేశంలోని ప్రతి ప్రాంతానికి కనెక్టివిటీ కలిగి ఉంది. దేశ నలుమూలలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా రైళ్లల్లో ప్రయాణం చేయవచ్చు. అయితే రైళ్లల్లో వెళ్లేటప్పుడు కొన్ని విషయాలు మనకు ఆసక్తి కలిగిస్తాయి. రైళ్లపై ఉండే గుర్తులు, పట్టాలపై ఇండే సైన్ బోర్డులు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఈ గుర్తులకు అర్థం ఏంటనేది తెలియక చాలామంది ఆలోచిస్తూ ఉంటారు. అయితే మీరు రైళ్లల్లో వెళ్లేటప్పుడు పట్టాల పక్కన కొంత దూరంలో సిల్వర్ బాక్సులు చూసి ఉంటారు. వీటికి తాళం వేసి ఉంటుంది. అసలు వీటిల్లో ఏముంటుంది? అనేది మీకు తెలుసా.. ఇప్పుడు అసలు విషయాలు చూద్దాం.

### సిల్వర్ బాక్సులు ఎందుకు..

రైలు పట్టాల పక్కనే కొంత దూరంలో చిన్న సిల్వర్ బాక్సులు ఉంటాయి. వీటిని యాక్సిల్ కౌంటర్ బాక్సులుగా పిలుస్తారు. వీటిల్లో ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు సెన్సార్లు, డేటా ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటాయి. ట్రైన్ ఒక నిర్ధిష్ట ప్రాంతంలో ట్రాక్‌పైకి వచ్చినప్పుడు లేదా బయటకు వెళ్లినప్పుడు సెన్సార్లు దాని చక్రాల సంఖ్యను నమోదు చేస్తుంది. ఈ సమాచారంగా ఆధారంగానే ట్రాక్ ఖాళీగా ఉందా..? లేదా? అనేది రైల్వే వ్యవస్థ గుర్తిస్తుందట. ట్రైన్ ఒక ప్రాంతంలోకి వచ్చినప్పుడు దాని చక్రాల సంఖ్యను లెక్కిస్తుంది. అలాగే వెళ్లేటప్పుడు మళ్లీ సంఖ్యను లెక్కిస్తుంది. రెండూ సంఖ్యలు ఒకేలా ఉంటే ట్రైన్ ట్రాక్ దాటిందని నిర్ధారిస్తుంది. ఆ ట్రాక్ తర్వాత వచ్చే రైలుకు సిద్ధంగా ఉందని వ్యవస్థ గుర్తిస్తుంది.

### రైల్వే భద్రతలో కీలక పాత్ర

ఒకవేళ చక్రాల లెక్కల్లో తేడా వస్తే వెంటనే వార్నింగ్ పంపిస్తుంది. దీని వల్ల సిగ్నల్ ఆటోమేటిక్‌గా ఎరుపు రంగులోకి మారుతుంది. దీంతో ఆ ట్రాక్‌పైకి వేరే ట్రైన్‌ను అధికారులు అనుమతించరు.

## ఒక్క రోజులోనే 96శాతం పింఛన్లు ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నాం

- దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదు
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- త్వరలోనే కొత్త పింఛన్లు వస్తాయి.. అర్హులైన అందరికీ ఇస్తాం
- గాలి, వాన వలన కలుగుతున్న ఇబ్బందులపై తక్షణమే స్పందిస్తున్నాం



అనంతపురం, కదిలించే వార్త, జూన్ 01 :
ప్రతి నెల 1వ తేదిన ఇంటి వద్దకే వచ్చి 96శాతం మందికి ఒక్కరోజులోనే పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం.. దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నియోజకవర్గంలోని నవోదయ కాలనీ, 47వ రంగస్వామి నగర్, నారాయణపురం పంచాయతీలోని స్టాలిన్ నగర్ లలో ఆయన పింఛన్లు పంపిణ చేపట్టారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద వారితో మాట్లాడి.. వారి ఆరోగ్య, కుటుంబ పరిస్థితులను తెలుసుకుంటూ పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేది ఉదయం 7గంటలకు పింఛన్లు పంపిణీని ప్రారంభిస్తే.. 9గంటల్లోపే 56శాతం పింఛన్లు పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. సాయంత్రానికి 96శాతానికి పైగా పంపిణీ పూర్తవుతుందన్నారు. మిగిలిన వారికి మరుసటి అందజేస్తున్నట్టు తెలిపారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు ఎప్పుడు వస్తాయో కూడా తెలిసేది కాదని.. పింఛన్ల కోసం లబ్ధిదారులు పడిగాపులు కాసేవారన్నారు. మా ప్రభుత్వంలో 1వ తేదిన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తున్నామని.. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 4వేలకు పింఛన్ ని పెంచామన్నారు. అదే జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు వస్తాయని.. అర్హులైన అందరికీ అందజేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి 10లక్షల కోట్ల అప్పులు పెట్టి ఆర్థిక వ్యవస్థ దెబ్బతీసి వెళ్లాడని విమర్శలు చేశారు. దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి.. ఎన్ని కష్టాలు ఉన్నా..1వ తేదిన ఉద్యోగుల జీతాలు, పింఛన్లు అందిజేస్తున్నట్టు చెప్పారు. అంతే కాకుండా అన్నక్యాంటీన్లు, స్కిల్ డెవలప్మెంట్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అమలు చేస్తున్నామన్నారు. 23నెలల్లోనే 24లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. పుట్టపర్తి వంటి ప్రాంతానికి యుద్ధవిమానాల పరిశ్రమ వచ్చిందని.. లక్ష కోట్లతో పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. 2029కల్లా అమరావతి, 2027కి పోలవరం పూర్తి చేయబోతున్నట్లు తెలిపారు.




### గాలి, వాన నష్టంపై యుద్ధ ప్రాతిపాదికన స్పందిస్తున్నాం

నగరంలో వర్షం, ఈదురుగాలుల వలన కొంత ఇబ్బంది ఏర్పడిన మాట వాస్తవమేనని అయితే దీనిపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. 305చెట్లు కూలిపోయాయని.. విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరిగాయన్నారు. తక్షణమే మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చెట్లను తొలగించి.. విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నారన్నారు. నిత్యం తాను కూడా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. అర్ధరాత్రి వరకు అధికారులు ఫీల్డ్ లో ఉండి పని చేస్తున్నారన్నారు. అయితే వారం రోజులుగా రోజు గాలి వాన ఉండటం వలన కొంత ఇబ్బంది వస్తోందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఒక షెడ్డు కూలి. విద్యుత్ సరఫరాకు కొంత అంతరాయి ఏర్పడిందని.. కానీ వెంటనే జనరేటర్ల ద్వారా ఇబ్బంది లేకుండా చేశామన్నారు. ఆసుపత్రిలో పూర్తిగా విద్యుత్ లేదన్నది వాస్తవం కాదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.




# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని




స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.

వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710